క్లుప్తంగా

రూ.14 కోట్లు మంజూరు

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.14.28 కోట్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నిధులను అన్ని గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేరాల నియంత్రణకు చర్యలు

కల్వకుర్తి టౌన్: నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని కల్వకుర్తి డీఎస్పీ శంకరయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో కల్వకుర్తి సీఐ ఆంజనేయులు, సర్కిల్ పరిధిలోని పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఊర్కొండ ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన లెనిన్ డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్‌ఐలు రమేష్, రాజు, లెనిన్, సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలకు ఇంటర్వ్యూలు

బల్మూర్/లింగాల/తాడూరు: మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. రెండు యూనిట్లకు 110 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 44 మంది హాజరయ్యారు. లింగాలలో రెండు యూనిట్లకు 66 మంది అభ్యర్థులకు 52 మంది హాజరయ్యారు. తాడూరులో మొత్తం 3 యూనిట్లకుగాను 68 మంది దరఖాస్తులు చేసుకోగా 63 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారన్నారు.

ఆర్యవైశ్యులను ఆదుకోవాలి

మన్ననూర్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల మాదిరి ఆర్యవైశ్యులను ఆదుకోవాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఈసీ మెంబర్ వెంకటరమణ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

టీజేఎస్ నాయకుడిని కలిసిన ఎమ్మెల్సీ

బిజినేపల్లి: తిమ్మాజీపేట మండలంలోని గోరిటలో టీజేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్యాం ప్రసాద్‌రెడ్డిని ఆయన స్వగృహంలో మంగళవారం ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. రానున్న ఎన్నికల్లో కూచుకుళ్ల రాజేష్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ

బల్మూర్: మండల కేంద్రంలోని ఐకేపీ సమావేశ మందిరంలో మంగళవారం ఆయా గ్రామాల బీఎల్‌ఓలతో పాటు సూపర్‌వైజర్లకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో తప్పుల సవరణ, ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిష్యా నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల

కొల్లాపూర్ రూరల్: పట్టణంలో ఈ నెల 27న నిర్వహించే ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆత్మగౌరవ సభకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆదిరాల యాదన్న గౌడ్ విడుదల చేశారు. కార్యక్రమంలో మీసాల రామ్, వెంకటేష్ వాల్మీకి, పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ఎల్లూరు గ్రామ సమీపంలో ఉన్న పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులకు పెంట్లవెల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 500 మందికి పరీక్షలు చేశారు.

మొక్కలు నాటాలి

చారకొండ: గ్రామ పంచాయతీలకు నిర్దేశించిన ప్రకారం మొక్కలు నాటాలని ఉపాధి హామీ ఏపీడీ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని జూపల్లిలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సాముహిక ఇంకుడు గుంత నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలో అభివృద్ధిపై సమీక్షించారు. వారి వెంట ఎంపీడీఓ జయసుధ, ఏపీఓ లక్ష్మయ్య ఉన్నారు.

స్వీపర్ల సమ్మెకు మద్దతు

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 30 రోజులుగా సమ్మె చేస్తున్న స్వీపర్ల సమ్మెకు మంగళవారం ఏఐవైఎఫ్, ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. మారేడు శివశంకర్, బిజ్జ శ్రీనివాసులు బండి లక్ష్మీపతి, చిన్నపాగ శ్రీనివాసులు, స్వీపర్ల జిల్లా సహాయ కార్యదర్శి యాదయ్యగౌడ్, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

కల్వకుర్తి: జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో పట్టణానికి చెందిన నిర్మల విద్యాలయం విద్యార్థులు జావెలిన్ త్రో విభాగంలో సత్తా చాటారు. పట్టణంలోని సీబీఎం కళాశాల ఆవరణలో ప్రపంచ జావెలిన్ త్రో దినోత్సవం సందర్భంగా పోటీలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన జావెలిన్ త్రోలో తరుణ్, 400 మీటర్ల పరుగుపందెం పోటీల్లో సిద్దార్థ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ మేరీ, ప్రిన్సిపాల్ జయశ్రీ, పీఈటీ రమేష్‌లు విద్యార్థులను అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలి



తెలకపల్లిలో కరపత్రాలను తహసీల్దార్‌కు అందజేస్తున్న తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు

అచ్చంపేట రూరల్: సమస్యలు పరిష్కరించాలని అచ్చంపేట తహసీల్దార్ కృష్ణయ్యకు తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పెంట్యానాయక్, గోవర్ధన్, నాచ, రాము, రామారావు పాల్గొన్నారు.

తెలకపల్లి: ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ ఉద్యమ జాగరణలో భాగంగా ఉపాధ్యాయులు నిరసన తెలిపి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కరపత్రాలు ఇచ్చి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఉప్పునుంతల: ఉపాధ్యాయ ఉద్యమ జాగరణలో భాగంగా తపస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తహసీల్దార్ శైలేంద్రకుమార్‌కు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు.

తాడూరు: వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ మహమూద్ అలీకి వినతిపత్రం అందజేశారు. కట్టా శ్రీనివాస్ రెడ్డి, మోహన్ సాగర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని మంగళవారం సీపీఐ, సీపీఎం పార్టీల జిల్లా కార్యదర్శులు ఎం బాల్‌నర్సింహా, వర్దం పర్వతాలు సందర్శించి మద్దతు తెలిపారు.

కల్వకుర్తిరూరల్: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులు ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

కోడేరు: మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులు భిక్షాటన చేశారు.

బిజినేపల్లి: తిమ్మాజీపేట, బిజినేపల్లి మండలాల్లోని గ్రామ పంచాయతీ కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బత్తుల వేంకటేశ్వర్లు, రాములు, సురేష్, పాల్గొన్నారు.



కల్వకుర్తిలో ఒంటికాలిపై నిరసన తెలుపుతున్న కార్మికులు

తెలకపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వర్షంలో నిరసన తెలుపుతున్న కార్మికులకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపస్ లక్ష్మణ్ సంఘీభావం తెలిపారు.

తాడూరు: ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా అధికారుల దగ్గరకు వెళ్లి కార్మికులు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



తెలకపల్లిలో పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు

తెలకపల్లి: వీఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మంగళవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం పటాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఏల జేఏసీ చైర్మన్ ఆర్ విజయ్, రాష్ట్ర నాయకులు అశోక్, రాము, ఇబ్రహీం,సుల్తాన్, సైదులు, శ్రీను, సత్యం, మహమూద్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రాపటానికి వీఆర్‌ఏలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు యాదయ్య, పెంటయ్య, అల్లాజి, మహిళలు ఉన్నారు.

రైతులతో మమేకమై పని చేయాలి



బిజినేపల్లి: గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం కింద గ్రామాల్లోకి వెళ్లిన వ్యవసాయ 4వ సంవత్సరం విద్యార్థులు రైతులతో మమేకం అయి వారి అనుభవాలు తెలుసుకొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని పాలెం కేవీకే కోఆర్డినేటర్ డా.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాలెం కేవీకే ఆధ్వర్యంలో వ్యవసాయ విద్యార్థులకు రావేఫ్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాలెం కేవీకే శాస్త్రవేత్తలు, పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్యం

ఉప్పునుంతల: వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్య వైద్యాధికారిణి స్వప్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మైల్‌స్టోన్ ప్రైవేట్ పాఠశాలలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఫార్మసిస్టు శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పీలు నవ్య, వరలక్ష్మి, రజని, సాయిబాల, రాజు, పాఠశాల హెచ్‌ఎం ఉన్నికృష్ణన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుడు పాఠశాలలో చేరిక

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఇందిరా నగర్‌కు చెందిన బాలుడు లక్ష్మయ్య యాచకుడిగా ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే కాలనీకి చెందిన యువకుడు బాబీదేవ్ బాలుడిని మంగళవారం పాఠశాలలో చేర్పించాడు. రెండు జతల దుస్తులు, చెప్పులు, బ్యాగు, స్కూల్‌కిట్, అందించాడు.

పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

పెంట్లవెల్లి: మండలంలోని మాధవస్వామినగర్‌లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను మంగళవారం ఏఈ సాయిరాం ప్రారంభించారు. కార్యదర్శి శ్రావన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఎన్నిక

తెలకపల్లి: మండలంలోని గౌరారం, నడిగడ్డ, పెద్దూరు తదితర గ్రామాలలో మంగళవారం క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు శ్రీధర్ రెడ్డి, ఈదుల నరేందర్‌రెడ్డి, హనుమంతురావుల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. సర్పంచ్‌లు జమ్ములు, ఈశ్వరయ్య, శైలజ, మహమూద్, కోట్ల శ్రీనివాసులు, కువలేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఎస్పీ

తెలకపల్లి: మండల ంలోని గోలగుండంలో బహుజనా మేలుకో అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీఎస్పీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్, శివశంకర్, మోహన్‌రెడ్డి, లక్ష్మయ్య, రాములు, ఎల్లస్వామి, రాము, కాశీం, స్వామి, వనిత, ఎల్లమ్మ, చెన్నమ్మ, బాలలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ బహుమతి

తెలకపల్లి: నాగర్‌కర్నూల్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం పర్యావరణ పరిరక్షణ అంశంపై పోస్టర్ తయారీ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. మండలంలోని గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి భవన ప్రతిభ కనబరిచింది. డీఈఓ గోవిందరాజులు నగదు బహుమతి అందజేశారు.

పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు

కల్వకుర్తిరూరల్: ప్రభుత్వం వెంటనే పీఆర్‌సీ కమిటీ వేసి 33 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలలో పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, రిజాయ్, వెంకటేశ్వర్లు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వెల్దండ: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గాన్‌గట్టుతండా, భర్కత్‌పల్లి, నారాయణపూర్, చెర్కూర్ గ్రామాల్లో ఎంపీడీఓ పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, నాయకులు తదితరులు ఉన్నారు.

బురద తెలంగాణగా మార్చారు

బిజినేపల్లి: బంగారు తెలంగాణ దేవుడెరుగుగాని బురద తెలంగాణ సాధించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని బీజేపీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి వ్యంగ్యంగా విమర్శించారు. మంగళవారం మంగళవారం మండలంలోని వట్టెం లో బురదమయంగా ఉన్న రహదారులపై ఆ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై వరి నాట్లు నాటి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వట్టెం రిజర్వాయర్ ప్రాజెక్టులపై వచ్చే కమిషన్‌లపైనే ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దృష్టి పెట్టారని కాని వట్టెం, బిజినేపల్లిల మధ్య ఉన్న రహదారులపై అస్తవ్యస్తంగా ఉన్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు జాకీర్‌హుస్సేన్ మండల నాయకులు భూషయ్య, నారాయణాచారి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు బీజేపీ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని అంకిరావుపల్లిలో గడప గడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సాయికృష్ణగౌడ్ హాజరయ్యారు.



బిజినేపల్లి, వట్టెం ప్రధాన రహదారిపై బురదలో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆదరిస్తే కొల్లాపూర్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని వివరించారు. మండల అధ్యక్షుడు ప్రసాద్, మూలె వెంకటేష్, కలీల్, వెంకటస్వామి, విష్ణుపాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అవగాహన

కందనూలు: జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో నియోజకవర్గ ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ, రెసిడెన్షియల్, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న సైన్స్, గణిత ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ అవార్డ్స్ ఆన్‌లైన్ నామినేషన్ ఆన్‌లైన్ నమోదుపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేషన్ జీవితంలో ఒక భాగం కావాలని తెలిపారు. ఈనెల 31వ తేదీ లోపు విద్యార్థులు నామినేషన్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య పాల్గొన్నారు.

30న భారీ బహిరంగ సభ

కందనూలు: ఈనెల 30వ తేదీన కొల్లాపూర్ ప్రజాభేరి భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీ కృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆపార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ హాజరవుతారని పేర్కొన్నారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డితో పాటు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, ఇతర నాయకులు ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగం శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, నాయకులు పర్వతాలు, శ్రీనివాసులు, పాండు, శ్రీకాంత్ రావు, భీముడు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ గర్జన పోస్టర్ విడుదల

కల్వకుర్తిరూరల్: హైదరాబాద్‌లో ఆగస్టు 8న ఇందిరా పార్కు ఎదుట నిర్వహించే యాదవ గర్జన సభకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు శంకర్ యాదవ్ విడుదల చేశారు. మండల అధ్యక్షుడు సైదులు యాదవ్, పట్టణాధ్యక్షులు మల్లేష్ యాదవ్, రాములు పాల్గొన్నారు.

ఓపెన్ కేటగిరి విధానాన్ని రద్దు చేయాలి



మన్ననూర్: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలలో ఓపెన్ కేటగిరి విధానాన్ని రద్దు చేస్తూ గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకే అవకాశాలు కల్పించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరుద్యోగ యువకులతో నిరసన తెలిపారు. భద్రాచలం, ఉట్నూర్ ఐటీడీఏలలో 100 శాతం గిరిజనులతోనే నోటిఫికేషన్లు వేస్తుండగా మన్ననూర్ ఐటీడీఏలో మాత్రమే ఓపెన్ రోస్టర్ విధానాన్ని అమలు చేయడం సరికాదన్నారు. అనంతరం కార్యాలయం ఉద్యోగి ఆంజేయులుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజ్‌గోపాల్, గణేష్, లక్ష్మన్, తిరుపతయ్య, శ్రీను, శంకర్, వెంకట్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి



అచ్చంపేట రూరల్: ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రూ.15 లక్షలతో చేపట్టనున్న ఫొటో, వీడియో గ్రాఫర్ల భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, వెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, భీమాచారి, గురుస్వామి, షఫి, నారాయణగౌడ్, శ్రీనుయాదవ్, కృష్ణ, గిరి, రమేష్ పాల్గొన్నారు.

కల్వకుర్తి: కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అచ్చంపేట మాలమహానాడు నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అంతర్గత సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అనుసరించాల్సిన అంశాలపై చర్చించినట్లు సమాచారం.

అమ్రాబాద్: అమ్రాబాద్ మండలం ఎమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దుద్దు అనీల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వెల్దండ యెన్నం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గువ్వల బాధితుడిని పరామర్శించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



తెలకపల్లి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డీఈఓ గోవిందరాజులు అన్నారు. మంగళవారం మండలంలోని కార్వంగ ఉన్నత పాఠశాలలో జంబుల సతీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన క్రీడా సామగ్రిని ఆయన అందజేశారు. కార్యక్రమంలో జేఎస్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సతీష్‌రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు బి జగన్, డీఎస్‌ఓ కృష్ణారెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, తదితరులు ఉన్నారు.

ఓపెన్‌స్కూల్ ప్రవేశాల సంఖ్య పెంచాలి

కందనూలు: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరిధిలో (2023–24) విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్‌లో చేరడానికి ఈనెల 10 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా కృషి చేయాలని డీఈఓ గోవిందరాజులు అన్నారు. మంగళవారం జిల్లాలోని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు కేజీబీవీల ప్రత్యేక అధికారులతో ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో ఓపెన్ స్కూల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కుమార్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులపై కేసులు

బిజినేపల్లి: మండలంలోని వట్టెం గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేసిన బీజేపీ నాయకులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాములు యాదవ్ తెలిపారు. బీజేపీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు జాకీర్, భూషయ్య, నారాయణాచారి, తిరుపతయ్య తదితరులుపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పశువుల సంత వేలం

కల్వకుర్తి టౌన్: మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ సత్యం అధ్యక్షతన నిర్వహించిన సంత వేలం నిర్వహించారు. ఆగస్టు నుంచి మార్చి వరకు నిర్వహించే సంతకు జితేందర్ రూ.73.55 లక్షలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. వైస్ చైర్మన్ షాహెద్, కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, బిల్ కలెక్టర్ చంద్రయ్య, నజీర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కసిరెడ్డి ఉదారత



వెల్దండ: ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి విద్యాసంస్థల్లో పనిచేస్తున్న మండలంలోని కుందారం తండాకు చెందిన శేషనాయక్ ఇటీవల మృతి చెందాడు. దీంతో మండల కేంద్రంలో ఎమ్మెల్సీ బాధిత కుటుంబానికి రూ.5లక్షలు ఆర్థికసాయం చేసి ఉదారత చాటుకున్నారు.

ఉపాధి పనుల పరిశీలన

కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్రలో అభివృద్ధి పనులను మంగళవారం ఎంపీడీఓ ఆంజనేయులు పరిశీలించారు. హరితహారం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, ఉపాధి హామీ పనులు, అంగన్‌వాడీ కేంద్రాన్ని పల్లెప్రకృతి వనాన్ని పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మార్గాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏపీఓ చంద్రసిద్ధార్థ్, పంచాయితీ కార్యదర్శి మల్లేష్ ఉన్నారు.

అభివృద్ధే ధ్యేయం



కల్వకుర్తి: మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇందిరానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. కౌన్సిలర్ సైదులు గౌడ్, శేఖర్ గౌడ్, సురేష్, రామకృష్ణ కాలనీ వాసులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం

వెల్దండ: మండలంలోని నారాయణపూర్ గ్రామానికి మహేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. దీంతో మంగళవారం సర్పంచ్ అంజినాయక్ గ్రామంలో బస్సు డ్రైవర్‌ను శాలువాలతో సన్మానించారు.

పోరాటానికి సిద్ధం కావాలి

ఉప్పునుంతల: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధనలో భాగంగా అంతిమ పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎడెల్లి అంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని లక్ష్మాపూర్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ గ్రామ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 30న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే సన్నాహక సదస్సుకు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చెక్కుల పంపిణీ

చారకొండ: మండలంలోని జూపల్లి, శేరిఅప్పారెడ్డిపల్లి, గోకారం గ్రామాల సంబంధించిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు మంగళవారం మాద్గుల మండల కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ నభి ఉన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్, కుప్పగండ్ల, చెర్కూర్ తదితర గ్రామాల్లో మొహర్రం వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పీర్ల చావడిలో పీర్లను ప్రతిష్ఠించారు. ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

పండ్ల తోటలతో లాభాలు

లింగాల: పండ్ల తోటలు సాగు చేసి లాభాలు పొందాలని ఏఓ నాగార్జునరెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పండ్ల తోటలు, ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్సీ సన్నకారు రైతులకు వంద శాతం సబ్సిడీతో, ఇతర వర్గాల రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు ఇస్తామని వివరించారు.

మణిపూర్ ఘటనపై నిరసన



బల్మూర్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన నిరసన తెలుపుతున్న నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్: నిందితులను కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు కాళ్ళ నిరంజన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తా ఎదుట సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎం బాల్‌నర్సింహా నిరసన తెలిపారు. మల్లేష్‌గౌడ్, నిరంజన్‌యాదవ్, గంగోజీ, శ్రీనివాసులు, తిరుపతయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మణిపూర్ ఘటనపై మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ హాజరయ్యారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారికి వినతిపత్రం ఇచ్చారు.

బల్మూర్: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన ఘటనకు నిరసిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. శంకర్ నాయక్, ఆంజనేయులు, లాల్‌అహ్మద్, మాసయ్య, బాబర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: మణిపూర్ ఘటనను నిరసిస్తూ మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా ఎదుట సీపీఎం, డీఐఎఫ్‌ఐ ఆంధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎల్. దేశ్యానాయక్, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు వర్ధం సైదులు, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల నాయకులు పాల్గొన్నారు.